రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి మల్లారెడ్డి



అత్వెల్లిలో స్వామి వారిని దర్శించుకున్న మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, ఫిబ్రవరి 8. ప్రభాతవార్త :**
మేడ్చల్ మండలంలోని పలు ఆలయాల్లో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని రావల్‌కోల్ గ్రామంలో మేడ్చల్ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గోపని వెంకటేష్ ఆధ్వర్యంలో ఆ గ్రామ మాజి ఉప సర్పంచ్ మామిండ్ల వెంకటేష్ నిర్వహించిన 12వ మహా పడి పూజ కార్యక్రమానికి మంత్రి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, సర్పంచ్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా అత్వెల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ పార్వతి రాజరాజేశ్వరి స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమితి అధ్యక్షుడు నందారెడ్డి, ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు దయానంద్ యాదవ్, నాయకులు మల్లేష్‌గౌడ్, నర్సింహారెడ్డి, రాజమల్లారెడ్డి, శ్రవణ్‌కుమార్, గణేష్,నాగరాజు, పాల్గొన్నారు.

## కీసరగుట్ట జాతరను పకడ్బందీగా నిర్వహిస్తాం

**కీసర,ఫిబ్రవరి8,ప్రభాతవార్త:**
కీసరగుట్ట మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ప్రభుత్వ యంత్రాంగం ఆద్వర్యంలో పకడ్బందీగా నిర్వహిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య తెలిపారు. బుదవారం కీసరగుట్టలో పార్కింగ్ ఏర్పాట్లను సర్పంచ్ నాయకపు మాధురితో కలిసి పరిశీలించారు.గురుకుల పాఠశాల పరిసరాల్లో ఏర్పాటు చేయనున్న వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ నెల 16వ తేదీ నుండి 21వ తేదీ వరకు నిర్వహించే కీసరగుట్ట మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను జిల్లా యంత్రాంగం ఆద్వ ర్యంలో తగిన ఏర్పాట్లను చేస్తున్నామని తెలిపారు.కీసరగుట్ట పుణ్యక్షేత్రం నగరానికి అతి చేరువలో ఉండటంతో భక్తులు భారీ సంఖ్యలో రావడానికి అవకాశం ఉందని అన్నారు.భారీ సంఖ్యలో వాహనాలు కీసరగుట్టకు వచ్చే అవకాశం ఉందని,అందుకు పార్కింగ్ నిర్వాహకులు వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లను చేయాల్సిన బాధ్యత ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కీసరగుట్ట ఆలయ చైర్మన్ తటాకం రమేష్‌శర్మ, ఎంపిడిఓ రమాదేవి,ఎంపిఓ మంగతాయారు,పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.



కీసరగుట్ట పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్ : ఎస్ఐ అబ్దుల్ రవూఫ్

**పెద్దేముల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**
అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ రవూఫ్ తెలిపిన వివరాల ప్రకారం...పెద్దేముల్ మండలం మన్‌సాన్‌పల్లి వాగు నుంచి ఏలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న సమాచారం తెలుసుకున్న పోలీసులు బుదవారం మన్‌సాన్ పల్లి గ్రామ శివారులో ట్రాక్టర్ నెం.టిఎస్34, టిఏ8584ను పట్టుకొని సీజ్‌చేసారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవూఫ్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



సీజ్ చేసిన ఇసుక ట్రాక్టర్

# బాధ్యతాయుతంగా ప్రవర్తించినప్పుడే బాలలకు న్యాయం

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎన్నెపల్లిలోని బాల రక్షా భవన్ కార్యాలయంలో నూతనంగా జువైనల్ జస్టిస్ బోర్డ్ ( బాలల న్యాయ మండలి)ని వికారాబాద్ జిల్లా డిస్టిక్ జడ్జి కె.సుదర్శన్, ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే.శ్రీకాంత్‌తో కలిసి ప్రారంభించారు. ఇంతకు ముందు జువైనల్ జస్టిస్ బోర్డు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలో కొనసాగుతూ..ఉండేదని నూతన జిల్లాలల ఏర్పాటు చేసుకున్న తర్వాత తెలంగాణ ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఒక జువైనల్ జస్టిస్ బోర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించిందున అందులో భాగంగా బుధవారం వికారాబాద్ జిల్లాలో జువైనల్ జస్టిస్ బోర్డ్‌నును ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కోర్డు జడ్జి కె.సుదర్శన్ మాట్లాడుతూ...జువెనైల్ జస్టిస్ బోర్డు ( పిల్లల సంరక్షణ మరియు రక్షణ) చట్టం 200 ( 2015లో సవరించబడింది ) దానిలో భాగంగా నేరారోపణ లేదా చట్టంతో నిర్బంధించబడిన పిల్లలను జువైనల్ జస్టిస్ బోర్డ్ ముందు ప్రవేశపెడతారు.ఈ చట్టం మరియు క్రిమినల్ కోడ్ ప్రొసీజర్ నిబంధనల ప్రకారం పిల్లలను సాధారణ క్రిమినల్ కోర్డుకు తీసుకెళ్లకూడదు.ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరు పరుస్తారు.పిల్లలను వారి నేర కార్యకలాపాలకు దోషిగా నిందించడం కానీ వారి చర్యలను అర్థం చేసుకోవడానికి మరియు వారిని భవిష్యత్తులో బాలలను నేర కార్యకలాపాల నుండి బయటపడేందుకు నైపుణ్యమైన కోర్సులలో శిక్షణ ఇప్పించి వారిని భావి భారత పౌరులుగా తయారు చేయాలి బాలల న్యాయమండలి ద్వారా పిల్లలకు సంబంధించిన కేసులను సత్వర పరిష్కారానికి జువైనల్ జస్టిస్ బోర్డ్ దోహదపడుతుందని బాలల కోసం పనిచేసే ప్రతి ఒక్కరూ చట్టాన్ని లోబడి పని చేయవలసి ఉంటుందని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించినప్పుడే బాలలకు న్యాయం చేయగలుగుతామని అన్నారు.ఎవరైతే నేరారోపణ గురైన పిల్లలకు ప్రత్యేక పునరావాసం కల్పించేందుకు వారికి ప్రత్యేక శిక్షణను ఇవ్వవలసి ఉంటుంది.వివిధ కారణాల వల్ల కొంతమంది తల్లిదండ్రులు తమకు పుట్టిన పిల్లలు పోషణ భారమై పిల్లలు వదిలివేయడం జరుగుతుంది.ఇటువంటి పిల్లలకు ప్రభుత్వం తరపున శిశు గృహ హోమ్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. పిల్లలకు సంబంధించిన కేసుల విషయంలో పోలీస్ సిబ్బంది కానీ,న్యాయవాదులు కానీ ప్రభుత్వ ఉద్యోగులైన వారు కూడా మానవ సంబంధాలను దృష్టిలో పెట్టుకుని మానవతా దృక్పథంతో నడుచుకోవాల్సి ఉంటుంది.ఇలాంటి ఎన్ని కార్యక్రమాలు చేసిన పిల్లల విషయంలో ఏదో ఒకచోట కొన్ని నిరాధారమైన సంఘటనలు జరుగుతున్నాయి.ఇలాంటి సంఘటనను మన వికారాబాద్ జిల్లాలో జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. బాలలకు సరైన పునరావసం కల్పించనట్లయితే నేరాల వైపు వెళ్లే ప్రమాదం ఉంది కాబట్టి అటువంటి పిల్లలకు మంచి భవిష్యత్తు అందించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని తెలియజేశారు. అదే విధంగా తప్పిపోయిన పిల్లల కోసం పోలీస్ శాఖ తరపున దర్పన్ యాప్ రూపొందించడం జరిగిందని తెలియజేవారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణీ లలిత కుమారి మాట్లాడుతూ...జువైనల్ జస్టిస్ బోర్డులో ఇద్దరు మెంబర్లు ఉంటారని అందులో తప్పనిసరిగా ఒక మహిళా ఉండాలని చట్టంలో పొందుపరచడం జరిగిందని తెలియజేశారు. నేరారోపణకు గురైన పిల్లల కోసం జువైనల్ జస్టిస్ బోర్డ్ పనిచేయడం జరుగుతుందని అటువంటి పిల్లల కోసం న్యాయం చేయాలని ఉద్దేశంతో ఈ బోర్డును ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిస్టిక్ కోర్ట్ కె.సుదర్శన్,ఫస్ట్ క్లాస్,జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కె.శ్రీకాంత్,డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ డిపి శీతల్,డిస్టిక్ ట్రైనింగ్ సెంటర్ ఇంచార్జీ అడిషనల్ ఎస్పీ మురళీధర్,డిస్టిక్ ప్రొహిబిషన్ ఆఫీసర్ ఎస్.గౌతమి,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మాధవ రెడ్డి,జువైనల్ జస్టిస్ బోర్డ్ మెంబర్ జి.వాసు,డిఎస్‌పి సత్యనారాయణ,బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ టి.శ్రీ లక్ష్మి,లీగల్ ఆఫీసర్ నరేష్ కుమార్,డిసిపియు సిబ్బంది,చైల్డ్‌లైన్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# అక్రమాలకు పాల్పడిన అధికారులు, ప్రజాప్రతినిధులను సస్పెండ్ చేయాలి

**-మోసపోయిన బాధితులకు అండగా బిజెపి నేతలు**

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**
ఎదులాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయంలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన అధికారులు, ప్రజాప్రతినిధులపై పంచాయతీరాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని బిజెపి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామపంచాయతీలో ఇటీవల జరిగిన అవినీతి, అక్రమాలపై బిజెపి గ్రామశాఖ ఆధ్వర్యంలో బుధవారం జీపీ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఇళ్ల నిర్మాణాల అనుమతులకు సంబంధించి జారీ చేసిన నకిలీ రశీదు పత్రాలను జిల్లా బిజెపి అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి పరిశీలించి బాధితులతో మాట్లాడి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గ్రామకార్యదర్శి ఉష, బిల్‌కలెక్టర్, పాలకవర్గ సభ్యుల చేతిలో మోసపోయిన బాధితులకు న్యాయం జరిగే వారకు బిజెపి పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. అక్రమ వ్యవహారంలో బీఆర్ఎస్‌పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు జోక్యం చేసుకొని కేసును పక్కదారి పట్టించాలని ప్రయత్నిస్తె సహించబోమని అక్రమాలకు పాల్పడిన అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులపై ఉన్నతస్థాయి అధికారులు చర్యలు తీసుకొని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్రకార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్, మండలశాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు, ప్రధాన కార్యదర్శి రాచకట్ల శ్రీశైలం, ఓబీసీ మోర్చ రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, జిల్లా ఉపాధ్యక్షులు ఎదుగని శ్రీరాములు, గ్రామశాఖ అధ్యక్షులు ఎర్రోళ్ల కుమారస్వామి, శక్తికేంద్ర ఇంచార్జ్ అలివాడ సాయికిరణ్, ఎస్‌సీ మోర్చ అధ్యక్షులు సంకు మల్లేశ్, యువమోర్చ ప్రధానకార్యదర్శి రాచకట్ల హరికృష్ణ, మండల ఓబీసీ మోర్చ ప్రధాన కార్యదర్శి పూస వెంకట్, ఉపాధ్యక్షులు గాయరు రాజేశ్, ఎస్‌సీ మోర్చ నాయకులు గ్యార చిరంజీవి, బద్దం నాగరాజు, నాయకులు కానుగంటి అంజనేయులు, బూత్ అధ్యక్షులు తోటకూరి శ్రీను, నర్సింహ్మా, ప్రవీణ్‌రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



ఎదులాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి, మండలశాఖ అధ్యక్షులు ప్రవీణ్‌రావు తదితరులు

## కాచవాని సింగారం గ్రామాన్ని సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య



కాచవాని సింగారంలో హరితహారం నర్సరీని పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**
మండలంలోని కాచవాని సింగారం గ్రామాన్ని బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య ఆకస్మికంగా సందర్శించి పల్లె ప్రకృతి వనం, హరి తహారం తనిఖీ చేశారు. గ్రామంలోని నర్సరీలో పెంచుతున్న హరితహారం మొక్కలను పరిశీలించారు. అనంతరం బృహత్ పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి మొక్కలను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలను పరిశీలించడం జరిగింది. పంచాయతీ కార్యాలయంలో రికార్డులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. పంచాయతీ ఆదాయ వ్యయాలపై అదనపు కలెక్టర్ పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొంతం వెంకట్ రెడ్డి అదనపు కలెక్టర్‌కు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో నందకిషోర్, కార్యదర్శి దుబ్బాక వేణుగోపాల్ రెడ్డి, పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

## పూటకో అబద్ధం చెప్పి.. పూట గడుపుతున్న కెసిఆర్

**-రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమొందించాలి**
**-కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏక కాలంలో రూ.2 లక్షలు రుణమాఫీ**
**-హాత్ సే..హాత్ జోడో యాత్రలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్**



హాత్ సే..హాత్ జోడో కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**
అబద్దాలకోరు అయిన కేసీఆర్..పూటకో అబద్ధం చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. బుధవారం వికారాబాద్ నియోజకవర్గం లోని మోమిన్ పేట్ మండలం వెల్చల్ గ్రామం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హత్ సే.. హత్ జోడో అభియాన్ కార్యక్రమన్ని ఆయన ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని శ్రీ లక్ష్మీనర్సింహ్మా స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని గడప గడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర స్ఫూర్తితో ఏఐసీసీ, టీపీసీసీ అదేశాల మేరకు ఈ కార్యక్రమన్ని ప్రారంభించిడం జరిగిందని తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి, ప్రతి గడపకు రాహుల్ గాంధీ సందేశాన్ని తీసుకెళ్తామని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ 60 రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ రాక్షసా పాలనను అంతమొందించేంత వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిద్రపోయే ప్రసక్తి లేదని ఉద్ఘాటించారు. టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నికల సమయంలో లెక్కలేని హామీలు ఇచ్చారని, ప్రస్తుతం నాలు పథకాలు మాత్రమే కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే..ఏక కాలంలో రూ.2 లక్షలు రైతు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. రైతు బంధు సైతం ఎకరానికి 10 వేల నుంచి 15 వేలు పెంచి ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో నిరుపేదలకు ఇచ్చి అసైన్డ్ భూములను కేటీఆర్ దోస్తులకు అప్పనంగా అప్పగించారని ఆరోపించారు. లబ్ధిదారుల వద్ద నుంచి ఎకరానికి రూ.12 లక్షలకు తీసుకుని, రూ.80 లక్షలకు అమ్ముకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అసైన్డ్ భూమి లబ్ధిదారులకు యాజమాన్య హక్కులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోల్కుంద సంతోష్‌కుమార్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీరారెడ్డి, సీనియర్ నాయకులు సత్యనారాయణ, కిషన్‌నాయక్, రత్నారెడ్డి, మహిపాల్ రెడ్డి, నర్సిములు, ఎ.సుధాకర్ రెడ్డి, వహీద్‌మియా, శంకర్, వెంకటేష్, రాజశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, జాఫర్, రఘుపతి రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, వెంకట్ రెడ్డి, సతీష్ రెడ్డి, సంతోష్, మురళి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాకొద్దు...ఈ కెసిఆర్ సర్కారు

**-ఏమికొనలేని...తినలేని దుస్థితి నెలకొంది**
**-హాత్ సే హాత్ జోడో యాత్రలో సమస్యల వెల్లువ**

**నందిగామ ఫిబ్రవరి8,ప్రభాతవార్త :**
పెరిగిన నిత్యవసర వస్తు ధరలు పప్పులు, ఉప్పులు,సబ్బులు,వంట నూనె గ్యాస్ సిలీండర్ ధరలు పెరిగి కొనలేని,తినలేని దుస్థితి నెలకొందని మా కొద్దు ఈ కెసిఆర్ పాలన అంటూ మహిళలు సమస్యల గళం వినిపించారు.ప్రజల కష్టాలు తెలుసుకొని కేంద్ర=రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలు ఎండగట్టి ప్రజల్లోకి తీసికెళ్తున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి,షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్ చేపట్టిన హాత్ సే హాత్ జోడో పాదయాత్ర బుగ్గోని గూడ,బండోనిగూడ,చేగూరు,వెంకమ్మగూడ,నర్సప్పగూడ,అంతిరెడ్డి గూడ,నందిగామలో కొనసాగింది.పాదయాత్రలో అడుగడుగునా మహిళలు,రైతులు,నిరుద్యోగ యువకులు సమస్యలు మొర పెట్టుకున్నారు.గడిచిన ఎనిమిదెళ్ల కాలంలో ధరలు చూస్తే కళ్లలో నీళ్ల తిరుగుతున్నాయని మెమెట్ల బ్రతికేదని మహిళలు,పద్మ, రాములమ్మలు వీర్లపల్లి ముందు గోడు వెల్లబోశారు.చేగూరు,నర్సప్పగూడకు ఆర్టిసి బస్సు రాక పోవడంతో విద్యార్థులు,రైతులు నరకం చూడాల్సి వస్తుందన్నారు.ఫించన్లు,ప్రభుత్వ పథకాలని చెప్పి ఒక చేతో ఇచ్చి మరో చెత్తో గుంజు కుంటున్నాడని విచారం వెలిబుచ్చారు.ఈ సారి ఓట్ల కోసం వస్తే మా తడాఖా చూపుతామన్నారు.



**పథకాల పేరుతో ప్రజాధనం లూటీ : వీర్లపల్లి**
ఆచరణ సాధ్యం కాని పథకాల పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేస్తున్న బిఆర్ఎస్-బిజెపి పార్టీల భరతం పట్టాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ వీర్లపల్లి శంకరన పిలుపునిచ్చారు.మంగళవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నర్సింలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు...దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నిర్వహించారన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామిని బిఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు.డబుల్ బెడ్ రూం ఇళ్లు,నిరుద్యోగ భృతి,రైతు రుణమాఫీ,దళితులకు మూడేకరాల భూమి,ఫీజురీయంబర్స్‌మెంట్ వంటి ఇచ్చిన హామీలు ఎక్కడ అమలు చేయలేదన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాబర్ ఆలీఖాన్,పి.రఘు,శ్రీకాంత్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి,కొమ్ముకృష్ణ,చంద్రపాల్ రెడినడ,దేపల్లే కుమార్ గౌడ్,దేపల్లే శంకరయ్య గౌడ్,కావలి కృష్ణ,జి.హరినాథ్ రెడ్డి,పసుల బుచ్చయ్య,బుగ్గ శ్రవణ్,అందె మోహన్,మంకాల శ్రీశైలం,వీరమోని దేవేందర్,జంగ రజినీకాంత్,చెగూరు రాజశేఖర్,నర్సింలు,నవీన్ గౌడ్,సతీష్ ముదిరాజ్, అనిల్ రెడ్డి,టి.నవీన్ గౌడ్,ముత్యం రెడ్డి,అంజి,కృష్ణా రెడ్డి,నర్సగూడెం శేఖర్,టైలర్ కృష్ణ, సి.కిష్టా గౌడ్,సీతారాం,ప్రభాకర్ రెడ్డి,సి.మల్లేష్,లింగారెడ్డి గూడ అశోక్,వడ్డె శ్రీను,సాములయ్య,నరేందర్,టి.జంగయ్య,అంతయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి**



కంటివెలుగు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న మేడ్చల్ చైర్ పర్సన్ దీపిక నర్సింహారెడ్డి

**మేడ్చల్, ఫిబ్రవరి 8. ప్రభాతవార్త :**
కంటి వెలుగును కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని మేడ్చల్ మున్సిపల్ చైర్‌పర్సన్ దీపిక నర్సింహారెడ్డి కోరారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో బుధవారం నిర్వహించిన కంటివెలుగు కార్యక్రమాన్ని చైర్‌పర్సన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల కళ్లల్లో వెలుగు నింపాలనె ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ఉచితంగా కంటి పరీక్షలు అద్దాలు అందజేయడంతో పాటు అవసరమైన వారికి ఆపరేషన్లు కూడ చేస్తున్నారని ఆమె అన్నారు. ఎంతో మంది నిరుపేదలు కండ్లు సక్రమంగా కనిపించక, డబ్బులు వెచ్చించలేక కంటి చూపు కోల్పోయి ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నారని, అలాంటి వారికి ఈ కంటి వెలుగు గొప్ప అవకాశమని తెలిపారు. మేడ్చల్ పట్టణంలోని అన్ని వార్డుల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి, వార్డు కౌన్సిలర్ జాకట దేవ, వైద్యులు శ్రీనివాస్, కీర్తన, సిబ్బంది మల్లీశ్వరీ. జయలత, సహనాజ్, కల్పన,మమత,ప్రవీణ్ పాల్గొన్నారు.

## తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే

**మాజీ మంత్రి సుద్దాల దేవయ్య**

**యాచారం, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని మాజీ మంత్రి సుద్దాల దేవయ్య పేర్కొన్నారు. బుధవారం బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో ఏర్పడేది బిజెపి ప్రభుత్వమేనని, బిఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. ఈ నెల 10వ తేదీ నుండి జరగనున్న శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్‌లను జరిపి బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కల్లబొల్లి మాటలు చెబుతూ కాలయాపన చేస్తుందని ప్రజలకు వివరించాలన్నారు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వ ఏర్పాటుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు, బూత్ స్థాయి ఇంచార్జిలు సైనికుల్లా పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి నర్సింహారెడ్డి, మర్రిపల్లి అంజయ్య యాదవ్, ఎంపిపి కొప్పు సుకన్యభాష, పోరెడ్డి అర్జున్‌రెడ్డి, దేరంగుల రాజు, గోగికార్ రమేష్, పురుషోత్తం, గొల్లపల్లి జంగయ్యగౌడ్, ముంత జంగయ్య, వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్, పుప్పాల శాంతికుమార్, పగడాల శ్రీశైలం, కొండా మధుకర్‌రెడ్డి, జగదీష్, విజయ్‌కుమార్, నడికుడి కృష్ణ, పత్తి రాజు, విష్ణురెడ్డి, పాండు, కుంటి రాజు, బిజెవైఎం ఎస్సీ మోర్చా, ఓబీసీ మోర్చా, మహిళా మోర్చా అధ్యక్షులు నాగరాజు, దయాకర్, నరేష్, శైలజారెడ్డి, అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి సుద్దాల దేవయ్య

## గురుకుల మహిళా కళాశాలలో ప్రవేశాలకు గడువు పెంపు : ప్రిన్సిపల్

**శామీర్‌పేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట (శామీర్‌పేట)లో మొదటి సంవత్సరం డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు ధరఖాస్తులు స్వీకరణకు ఈ నెల 11వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం కోర్సులకు 5వ తేదీతో ముగియనుండగ దీనిని ఈ నెల 11వ తేదీ వరకు గడువును పొడిగించినట్లు తెలిపారు. 2023-2024 విద్యా సంవత్సరంకు సంబంధించి ప్రవేశాలకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. విద్యార్థులు ధరఖాస్తులను ఆన్‌లైన్‌లో చేసుకోవాల్సి ఉంటుందన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు.

## లక్ష్మీ నరసింహా స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం అందజేత



**తలకొండపల్లి ఫిబ్రవరి8,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండలం వెల్జాల్‌లోని వేదాద్రి లక్ష్మీ నరసింహా స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారి కల్యాణానికి హాజరు కావాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి, జడ్పీటీసి ఉప్పల వెంకటేష్‌లను ఆలయ ధర్మకర్త శ్రీనివాస మూర్తి,ఎంపిటిసి అంబాజీ కలిసి ఆహ్వాన పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్,మాజీ ఉప సర్పంచ్ బోయ నర్సింలు,చర్లవెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు తమ హక్కుల పట్ల అవగాహన కల్గి ఉండాలి

### ఎస్ఐ వెంకటేశ్



**తలకొండపల్లి ఫిబ్రవరి8,ప్రభాతవార్త :**
ప్రపంచ మానవ హక్కుల సంఘం జాతీయ చైర్మన్ ,బోరునడ ఆఫ్ డైరెక్టర్స్ ఆదేశాల మేరకు బుధవారం తలకొండపల్లి మండలం పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ వెంకటేష్‌చే క్యాలెండర్,డైరీలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ....మానవ హక్కుల గురించి అవగాహన కల్పించుటలో సమాజంలో వివిధ వర్గాల ప్రజలు నిత్యజీవితంలో హక్కులపై అవగాహన లేక ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారికి ఉన్న హక్కులను పరిరక్షించుటలో ప్రపంచ మానవ హక్కుల సంఘం గట్టి పునాది వేస్తుంది.దేశ ప్రజలందరికి మానవ హక్కులు అందేలా చూసేందుకే ప్రపంచ మానవ హక్కుల సంఘాలు కృషి చేయాలన్నారు.భారత రాజ్యాంగంలోని హక్కులను తెలుసుకోవాలని ,ప్రజల్లో హక్కుల గురించి అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి చైతన్యం చేయాలని కోరారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజలకు రక్షణ కల్పిస్తున్న పోలీసులకు ఉత్తమ పోలీసు ప్రశంసా పత్రాలు మెమొంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం రాష్ట్ర డైరెక్టర్ కడమంచి చెన్నయ్య,ఉమ్మడి మహబుబ్‌నగర్ జిల్లా చైర్మన్ వానరాశి వెంకటేష్,రాంపూర్ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీశైలం,వార్డు మెంబర్ ఆంజనేయులు,కిరన్,ఆర్టిఐ మహేష్,శేఖర్, పోలీసులు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి ఫిబ్రవరి8,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన పెరుమండ్ల లచ్చయ్య అనారోగ్యంతో వారం రోజుల క్రితం మరణించడంతో విషయం తెలుసుకున్న జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు ఆచారి పిలుపుమేరకు బిజెపి జిల్లా కార్యవర్గ శానమోని పాండు జిల్లా కార్యవర్గ సభ్యులు పెరుమాండ్ల రాజు 50 కేజీల బియ్యాన్ని అందించడం జరిగింది.

## గుండెపోటుతో ఎంపిటిసి మృతి

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 08,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వీరన్నపేట ఎంపిటిసి మల్లయ్య గుండెపోటుతో మృతి చెందాడు. మంగళవారం రాత్రి ఎంపిటిసి మల్లయ్యకు గుండెపోటు రావడంతో ధవాఖానాకు తరలించారు. అప్పటికే మల్లయ్య మృతి చెందడంతో కుటుంబ సభ్యులు మల్లయ్య మృత దేహాన్ని వీరన్నపేట గ్రామానికి తీసుకువచ్చారు. మల్లయ్య మృతి పట్ల బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, తదితర పార్టీల నాయకులు సంతాపం తెలిపారు. మల్లయ్య బిఆర్ఎస్ పార్టీ అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని ఆయన లేని లోటు పార్టీలో కనబడతుందని ఆ పార్టీ నాయకులు విచారం వ్యక్తం చేశారు.

## రథోత్సవంలో గాయపడిన బాలుడికి ఆర్థిక సహాయం



**తలకొండపల్లి ఫిబ్రవరి8,ప్రభాతవార్త :**
తలకొండపల్లిలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్సవంలో గాయపడిన బాలుడు సంపత్ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.దీంతో విషయం తెలుసుకున్న రిటైర్డ్ పోలీస్ అధికారి వేపూరి పండరినాథ్,మరియు అతని కుమారుడు రియాల్టర్ సాయి 1లక్షల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు.అదే విధంగా తలకొండపల్లి సర్పంచ్ లలిత జ్యోతయ్య 25వేల రూపాయలను సాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ కనుక వెంకటయ్య,దోషల నరసింహ,పెరుమాండ్ల జంగయ్య,రామకృష్ణ, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

**ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో :** మండల పరిధిలోని వెంకటరావుపేట గ్రామానికి చెందిన జాంగీర్‌కు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయాన్ని ఐక్యత ఫౌండేషన్ సభ్యుల ద్వారా విషయం తెలుసుకున్న చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి 5వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌరపల్లి సర్పంచ్ నరేందర్ గౌడ్,గ్రామ పెద్దలు మహేష్,వెంకట్ రెడ్డి,దస్తగిరి వెంకటయ్య ,ఫౌండేషన్ సభ్యులు,రాఘవేందర్,భరత్ రెడ్డి,శివ ప్రకాష్,శివశంకర్, పాల్గొన్నారు.

## చేవెళ్ల మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు ఏర్పాట్లు

### -చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజ ఆగిరెడ్డి

**చేవెళ్ళ,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
మహ శివరాత్రి జాతర ఉత్సవాలకు చేవెళ్ల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాట్లు చేస్తున్నామని చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజ ఆగిరెడ్డి అన్నారు. బుదవారం చేవెళ్ల వెంకటేశ్వరస్వామి దేవాలయం పరిసర ప్రాంతాల్లో మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజ ఆగిరెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అవరణలో మహాశివరాత్రిని పురస్కరించుకుని ఈ నెల 18 నుండి జరిగే జాతర ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దేవాయలం, పుష్కరిణి అవరణ చుట్టు పక్కల పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించామన్నారు. జాతర ఉత్సవాలకు వస్తున్న భక్తులకు ఏలాంటి అసౌర్యాలు కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, పూజారి శ్రీపాదు. ఉప సర్పంచ్ గంగియాదయ్య, సీనియర్ నాయకురాలు దేవర సమత, మాజీ ఉపసర్పంచ్ టెకులపల్లి శ్రీనివాస్‌యాదవ్, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, నాయకులు అగిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి,రవీందర్‌రెడ్డి, వినోద్‌గౌడ్, రాములుగౌడ్ పాల్గొన్నారు.



చేవెళ్ల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో పెరిగిన మొక్కలను తొలగిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్యవెక్షిస్తున్న గ్రామ పంచాయతీ పాలక వర్గం

# సిఎం కెసిఆర్ లక్ష్యం తెలంగాణ అభివృద్ధే

**-అన్ని వర్గాల సంక్షేమం కోసమే బడ్జెట్**
**-ప్రజల సమస్యలు తీర్చడంలో ముందంటా**
**-పార్టీ టికెట్ ఎవరికిచ్చిన గెలుపుకు కృషి చేస్తా**
**-ప్రజల కోసమే పని చేస్తా..కాని పార్టీ మారను..**
**-చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం వెల్లడి**



చేవెళ్లలోని స్ఫూర్తి భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం

**చేవెళ్ళ,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా సిఎం కెసిఆర్ పాటుపడుతున్నరని, అన్ని వర్గాల సంక్షేమం కోసమే సిఎం కెసిఆర్ బడ్జెట్‌ను కేటాయించారని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం వెల్లడించారు. బుదవారం చేవెళ్ల మండల కేంద్రంలోని స్ఫూర్తి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రజల సమస్యలను తీర్చడంలో సిఎం కెసిఆర్ ముందున్నారని, అలాగే అయన బాటలోనే పదివిలో ఉన్న లేకున్నా చేవెళ్ల ప్రజల సమస్యలు తీర్చడం కోసమే పనిచేస్తున్నానన్నారు. ఇరవై ఎళ్ళుగా చేవెళ్ల నియోజకర్గ ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నానని, అలాగే ప్రస్తుతం కూడ ప్రజల కోసమే ఊపిరి ఉన్నంత వరకు పాటుపడుతామన్నారు. సిఎం కెసిఆర్ నిర్ణయంకు కట్టుబడి ఉన్నామని, పార్టీ అధిష్టానం టికెట్ ఎవరికిచ్చిన గెలుపుకు కృషి చేస్తామన్నారు. పార్టీ మారే అలోచనే లేదని, పార్టీని మరింతగా బలోపేతనం చేసేందుకు కృషి చేస్తామన్నారు. చేవెళ్ల నియోజకవర్గ ప్రజల అదరాభిమానాలున్నంత వరకు ప్రజల మద్యనే ఉంటామన్నారు. దేశంలో ఎక్కడలేని విదంగా తెలంగాణ రాష్ట్రంలో పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. సిఎం కెసిఆర్, అర్థిక మంత్రి హరిష్‌రావులు అన్ని వర్గాల ప్రజలకు మెలు చెకరే విధంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గతంలో కొన సాగిన ప్రభుత్వాలు బడ్జెట్‌ను అరకొరగా ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. పథకాలకు నిధులు సక్రమంగా కేటాయించకపోవడంతో పథకాలు పేదలకు చేరలేవన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అమలౌతున్న పథకాలు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో అమలు చేసేందుకు సిఎం కెసిఆర్ చేస్తున్న కృషిని అభినందనీయమన్నారు. బిఆర్ఎస్‌తో దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు మరింతగా ప్రభుత్వ పథకాలు అందేవిధంగా చర్యలు కోనున్నానన్నారు.గత ప్రభుత్వాలు చేవెళ్ల నియోజకవర్గంను సెంటిమెంట్‌గా వాడుకుని అభివృద్ధిని మరిచారని, తెలంగాణ ప్రభుత్వం అద్వర్యంలోనే అభివృద్ధి సాద్యపడిందన్నారు. చేవెళ్ల నియోజకవర్గానికి మంత్రి సబితారెడ్డి, ఏమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ సునితారెడ్డి,ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిలు అధిక నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేశారన్నారు. వారిబాటలోనే నడుచుకుంటూ వారు చూపిన మార్గంలో నడుచుకుంటూ చేవెళ్ల నియోజకర్గ ప్రజకు నిత్యం అందుబాటులో ఉండి సేవా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎంపిపి మంగళి బాల్‌రాజ్, నియోజకవర్గ యూత్ అద్యక్షుడు వనం లక్ష్మీకాంత్‌రెడ్డి, సర్పంచులు వెంకటేశంగుప్తా, లావణ్యశంకర్, బీమయ్య, జాంగీర్, మాజీ సర్పంచ్‌లు రాంచంద్రయ్య, బి.నర్సింలు, చేవెళ్ల మార్కెట్ కమిటి మాజీ వైఎస్ చైర్మన్ నర్సింలు, నాయకులు నర్సింలు, శంకర్, మాణిక్యం, మాణిక్యరెడ్డి, మహేందర్‌రెడ్డి, నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



అధికారులతో సమీక్ష చేస్తున్న ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్

**ఆమనగల్లు, ఫిబ్రవరి8, ప్రభాతవార్త:**
కల్వకుర్తి నియోజకవర్గంలోని మిగులు పనులను సకాలంలో వెంటనే పూర్తి చేయాలని నియోజకవర్గ అధికారులకు స్థానిక ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ ఆదేశించారు. పంచాయతీరాజ్, ఆర్అండ్‌బిశాఖల పరిధిలో వెనుకబడిపోయిన పనులపై ప్రత్యేక శ్రద్ద చూపించి వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆయన కోరారు. బుధవారం హైదరాబాద్ నగరంలోని ఆయన నివాసంలో ఉదయం కల్వకుర్తి నియోజకవర్గ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పంచాయతీ రాజ్, రోడ్లు భవనాల శాఖల అధికారులతో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలలో మిగులు పనులను అలసత్వం ప్రదర్శించకుండా మిగులు పనులు సకాలంలో మొత్తం పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం ముగింపు దగ్గర పడుతుండడంతో ప్రభుత్వ లక్ష్యం చేరుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కాగా మిగులు పనులపై అధికారులు పలు అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమీక్షలో ఆర్అండ్‌బి డిఈ రవిందర్‌కుమార్, డిప్యూటీ డిఈఈ జలంధర్, ఏఈ రవితేజ, పంచాయతీరాజ్‌శాఖ అధికారులు డిప్యూటి ఈఈ తిర్పతిరెడ్డి, దుర్గప్రసాద్, ఏఈ కృష్ణయ్య, విద్యాసాగర్, పరమేశ్, సూర్యవంశీలు సమీక్షలో పాల్గొన్నారు.

# బిసిలను మోసం చేసిన అగ్రకుల పార్టీలపై తిరుగుబాటు చేద్దాం

**- ఏనుగెక్కి రాజ్యాధికారం కోసం లడాయి చేద్దాం**
**- కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పిలపునిచ్చిన బీఎస్పీ నాయకులు పసువుల ప్రశాంత్ ముదిరాజ్**



సంతకాలు సేకరిస్తున్న బీఎస్పీ పార్టీ నాయకులు

**కొందుర్గు, ఫిబ్రవరి 8, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొందుర్గు మండలంలో బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు దుర్గని శ్రీనివాస్ అధ్యక్షతన బీసీ రిజర్వేషన్లు 27 శాతం నుంచి 52 శాతం పెంచాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షాద్‌నగర్ ఇంఛార్జీ తట్టేపల్లి రాములు, షాద్‌నగర్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు పసుల ప్రశాంత్ ముదిరాజ్ ముఖ్యఅతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అగ్రకుల పార్టీలైన బీజేపీ టీఆర్ఎస్ పార్టీలు బీసీలను నిర్లక్ష్యం చేస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయని మోసపోయిన బీసీలు అగ్రకుల పార్టీలైన బీజేపీ టీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలపై తిరుగుబాటుకు సిద్దం కావాలన్నారు. దేశ జనాభాలో 52 శాతం ఉన్న బీసీలను మోసపూరిత విధానాలతో కులమత వర్గాలతో విడగొడుతూ బీసీలకు అన్యాయం చేస్తున్నారన్నారు. మోసపూరిత పార్టీల అగ్రకుల పేదలందరూ చేయి చేయి కలుపుతూ బీఎస్పీ పార్టీని బలపరుస్తూ రాజ్యాధికారం కోసం లడాయి చేయాలన్నారు. అగ్రకుల పార్టీలలో ఉన్న బీసీ నాయకులు బీసీలకు అన్యాయం జరిగితే బీసీల తరపున మాట్లాడకుండా కీలు బొమ్మల వ్యవహరిస్తూ బీసీలకు ద్రోహం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ నియోజకవర్గం తొండపల్లి దర్శన్ మండల అధ్యక్షుడు దుర్గని శ్రీను, సెక్టార్ అధ్యక్షుడు గోర్లకాడ శ్రీనివాస్, ఆనంద్, శ్రీకాంత్, ఆంజనేయులు, హర్షవర్ధన్, సైదిపల్లి ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుంది

### జెడ్పీటీసి కాలే శ్రీకాంత్, ఎంపీపీ నక్షత్రం



**మొయినాబాద్ ఫిబ్రవరి8, ప్రభాతవార్త :**
బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని మొయినాబాద్ జెడ్పీటీసీ కాలే శ్రీకాంత్ అన్నారు. మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామ రోడ్డు గత రెండు సంవత్సరాలుగా గోతులు ఏర్పడి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని సర్పంచ్ లావణ్య రోడ్డు పరిస్థితిని, ప్రయాణికులను దృష్టిలో ఉంచుకోని ఈ సమస్యను ఎమ్మెల్యే యాదయ్యకు దృష్టికి తీసుకెలడంతో సురంగల్ గ్రామానికి రోడ్డు సాంక్షన్ చేయించారు. అటు ఇటుగా కొంత రోడ్డు పనులు ఆలస్యమైనా, గ్రామానికి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సురంగల్ గ్రామ కల్వర్ట్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు దాదాపు ఒక కిలోమీటరు సీసీరోడ్డును బుదవారం ప్రారంభించారు. సీసీరోడ్డు కోసం ఎమ్మెల్యే ప్రత్యేకంగా శ్రద్ధ చూపించారని అన్నారు. ఎన్ఆర్‌జీఎస్, ఎస్‌పిఎఫ్, పంచాయితీ నిధులతో ఒక కిలోమీటరు మేరకు సీసీ రోడ్డు నిర్మాణపు పనులు చేపట్టారు, సర్పంచ్ లావణ్య మాట్లాడుతూ ... ఎన్నో రోజుల నుండి రోడ్డు కోసం ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిన మాట వాస్తవమే నని వర్షాకాలం అధికంగా వర్షాలు పడడంతో పనులు కొంత ఆలస్యంగా ప్రారంభించిన ఊరుదాటేంత వరకు సీసీ రోడ్డు ఒక కిలోమీటరు మేరకు వేస్తున్నామంటే ఎమ్మెల్యే ప్రత్యేకంగా మన గ్రామం పై శ్రద్ధ చూపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్దానగర్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రహుఫ్, మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యాక్షుడు గునుగూర్తి జేవంత్, వార్డు మెంబర్లు ఎల్లని సుప్రియ, జయప్రద, జవోజి యాదమ్మ, సల్ల మాధవి, కర్రోళ్ల భాస్కర్, రామగళ్ల ఇంద్రమ్మ, గుమ్మాల విక్రమ్‌రెడ్డి, ఎండి.షఫీ, కొంగరి నారంరెడ్డి, మాజి సర్పంచ్ మ్యాకల రామ్‌చెందర్, ఎల్లని అశోక్ గౌడ్, కమ్మరి యాదగిరి చారి, ఈగ వెంకట్‌రెడ్డి, కొంగరి రగుపతి రెడ్డి, గ్రామస్థులు తధితరులు పాల్గొన్నారు.

## నేడు మొండిగౌరెల్లిలో అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్‌ల విగ్రహాల ఆవిష్కరణ

**యాచారం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**
మండల పరిధిలోని మొండిగౌరెల్లి గ్రామంలో నేడు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్, దివంగత మాజీ ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్‌ల విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని అంబేద్కర్ యూత్ కమిటీ ఆధ్వర్య లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా ప్రొఫెసర్ ఖాసిం పాల్గొంటారని తెలిపారు. విద్యావంతులు, మేధావులు, దళితులు, అన్ని వర్గాల ప్రజలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు తెలిపారు.

## వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలి



షాబాద్ చౌరస్తాలో వాహన చోదకులను తనిఖీ చేస్తున్న ఇన్స్పెక్టర్

**షాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**
వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని షాబాద్ ఇన్స్పెక్టర్ గురువయ్యగౌడ్ తెలిపారు. మంగళవారం రాత్రి షాబాద్ చౌరస్తాలో తనిఖీలు నిర్వహించారు. రోడ్డు నిబంధనలు పాటించని వారిపై జరిమానాలు విధించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలన్నారు. కారులో ఉన్న వారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని, ఓవర్ స్పీడ్ పోకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ట్రిబుల్ రైడింగ్, మధ్యం సేవించి వాహనాలు నడపడం లాంటివి చట్ట విరుద్దమని తెలిపారు. అందరూ జాగ్రత్తగా వాహనాలు నడిపి ఇంటికి క్షేమంగా చేరుకోవాలన్నారు.

## రకరకాల వంటకాలతో ఫుడ్ ఫెస్టివల్ జరుపుకున్న విద్యార్థులు

**షాద్‌నగర్, ఫిబ్రవరి 8, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో గురువారం ఫుడ్ ఫెస్టివల్‌ను పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులు రకరకాల వంటకాలతో ఫుడ్ ఫెస్టివల్‌ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు నవీన్‌కుమార్ తదితరులు విద్యార్థులు తీసుకొచ్చిన వంటకాలను రూచి చూసి వారిని అభినందించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ... విద్యార్థులకు చదువులతో పాటు ఇతర రంగాల్లో కూడా రాణించడం ఎంతో అవసరమని వారికి ఇష్టమైన రంగాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలకు చేరుకునేలా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేయాలని అన్నారు. వారి అభిరుచికి దగ్గవిధంగా వారికి తగిన శిక్షణ ఇప్పిస్తే ఆయా రంగాల్లో మరింత రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



వంటకాలతో చూపరులను ఆకట్టు కుంటున్న విద్యార్థులు

## జాతీయ స్థాయి క్రీడలో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థినులను అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

**ఆమనగల్లు, ఫిబ్రవరి08, ప్రభాతవార్త:**
జాతీయ స్థాయి లంగిడి క్రీడలో ఆమనగల్లు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. తమిళనాడు రాష్ట్రంలో జరిగిన టోర్నిలో పాల్గొన్న ఆమనగల్లు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఆర్.శ్వేత, పల్లవి, కిరణ్మయి, అరుణ, స్వాతిలు ప్రతిభ చాటి నాల్గువ స్థానంలో నిలిచారు. ఈమేరకు బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ, నల్లబోలు ప్రేమకుమారి, వ్యాయామ ఉపాధ్యాయురాలు సుశీల, ఉపాధ్యాయ బృందం విద్యార్థినులను ప్రత్యేక అభినందించారు. రానున్న రోజులలో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



మూర్తుజపల్లిలో స్వయంపాలన చేసుకుంటున్న విద్యార్థులు

**ఆమనగల్లు, ఫిబ్రవరి8, ప్రభాతవార్త:**
ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని మూర్తుజపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు స్వయం పాలన చేపట్టి 10 మంది విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం తోటి విద్యార్థులకు పాఠాలు భోదించి ఆకట్టుకున్నారు. చిన్నారులు వివిధ ఉపాధ్యాయ వేషధారణలో చూడ ముచ్చటగా తయారై పాఠశాలకు హాజరైనారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు స్వయంపాలన చేపట్టగా పాఠశాల ఆవరణలో జరిగిన ముగింపు సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మణిపాల్, ఆంజనేయులు, శోభరాణి ఉపాధ్యాయ బృందం ఒకరోజు ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. స్వయం పాలనతో పాఠశాల ఆవరణలో సందడి నెలకొన్నది.

## విద్యారంగాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం

**-చేవెళ్లలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా**
**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాయికాడి శంకర్**



చేవెళ్లలో విద్యరంగ సమస్యలపై ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**చేవెళ్ళ,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
విద్యారంగంకు అధిక నిదులు మంజూరు చేయకుండా విద్యారంగంను విస్మరిస్తున్న ప్రభుత్వంకు తగిన గుణపాఠం చేప్పాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాయికాడి శంకర్ అన్నారు. విద్యరంగంకు 30 శాతం నిధులు కేటాయించకపోవడంను నిరసిస్తూ బుదవారం చేవెళ్ల మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు బేగరి అరుణ్‌కుమార్ అద్వర్యంలో దర్నా చేశారు.చేవెళ్ల జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాయికాడి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యారంగంకు నామా మాత్రంగానే నిధులను కేటాయించడం ఎంత వరకు సమంజసమన్నారు. గత బడ్జెట్ విద్యరంగంకు 7.30 శాతం నిధులు కేటాయిస్తే ప్రస్తుతం విద్యారంగంకు తగ్గించి నిదులు కేటాయించడంలో ప్రభుత్వ పనితీరు స్పష్టంగా తెలుస్తుందన్నారు. ప్రభుత్వం విద్యరంగంను అభివృద్ధి చేయాల్సిన పట్టించుకోవడం లేదన్నారు.విద్యారంగంకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నామని సిఎం కెసిఆర్ ప్రకటనలు చేస్తున్నరు తప్పా అచరణలో మాత్రం పెట్టలేకపోతున్నారన్నారు. విద్యరంగం అనేక సమస్యలతో సతమతమౌతున్న పట్టించుకోవడం లేదన్నారు. విద్యరంగంకు పట్టించుకోకుంటే పెద్ద ఎత్తున అందోళన చేస్తామని హెచ్చరించారు.కేంద్ర,రాష్ట్ర విద్యానాల వలన విద్యవ్యవస్థ భ్రస్టు పట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్షుడు అరుణ్‌కుమార్, ఎర్రవల్లి శ్రీనివాస్, ఏసు రాములు, ప్రశాంత్, రాకేష్, భాను విద్యార్దులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మొయినాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**
మొయినాబాద్ మండలంలోని బాకారం జాగీర్ జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల 2006, 07 వ విద్యాసంవత్సరానికి సంబంధించిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యాక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా స్నేహితులు అందరు కలిసి చిన్ననాటి తరగతి గది సన్నివేశాలు, ఆత్మీయ సమ్మేళనంతో ఎంతో ఆనందాన్ని కలిగించాయని ఒక్కరికొక్కరు ఆలింగణం చేసుకోని ఆనందాన్ని పంచుకున్నారు. ఆ నాటి చిలిపి సన్నివేశాలు, చేసిన చిలిపి అల్లర్లను, చదువు చెప్పిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకున్నారు. ఎన్నో సంవత్సరాల తరువాత కలిసిన పాత స్నేహితులతో పలకరింపులు, వారి సంతోషాన్ని వారి మాటల్లో వివరించుకున్నారు. అనంతరం ఒకరికోకరు వారి వారి బాగోగులను తెలుసుకోని ఎవరు ఏ ఏ రంగాల్లో స్థిరపడినారో తెలుసుకోని ప్రతి ఒక్కరు మంచి స్థాయిలో ఉన్నారని ఒక్కరుకోక్కరు తెలుసుకోని సంతోషించారు.విందు, చిందులతో ఉల్లాసంగా ఉత్సాహంతో రోజంతా పాత స్నేహితులతో గడిపారు. ప్రతి ఒక్కరు విద్యార్థి దశను గుర్తుచేసుకోని తిరిగిరాని రోజులను తలుచుకుంటు, విద్యార్థి దశ ఎంతో బాగుండేదని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యాక్రమానికి చదువు చెప్పిన గురువులను ప్రత్యేకంగా ఆహ్వానించి సన్మానించారు. ఉపాధ్యాయుల గురించి వారి మాటల్లో ఆ నాడు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు, బుద్దులు, చిన్నతనంలో నడావాల్సిన దారులను మాకు వేసినందుకే ఈ రోజు ఉన్నత స్థాన్నాల్లో నిలిచామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జోన్, రాములు, జగన్, విమల, జ్యోతి, పూర్వవిద్యార్థులు తధితరులు పాల్గోన్నారు,

## 13న మాతృ,పితృ పూజ దినోత్సవం

**షాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**
షాబాద్ మండల కేంద్రంలో మాతృ,పితృ పూజ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు సంత్ శ్రీ ఆశారాంజీ ఆశ్రమం నిర్వాహకులు డాక్టర్ అమర్‌నాథ్, పరమేశ్వర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... షాబాద్ మండల కేంద్రంలో పీఆర్ఆర్ మినీ స్టేడియం ఆవరణలో ఈనెల 13న ఉదయం 9గంటలకు మాతృ, పితృ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున మండలంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కాళికాదేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆహ్వానం

**చౌడపూర్ ఫిబ్రవరి8,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని మక్త వెంకటాపూర్ గ్రామంలో కాళికాదేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు గురువారం నుండి ప్రారంభమవుతాయని సర్పంచ్ అనిత తెలిపారు.ప్రతిష్టాపన కార్యక్రమాల్లో భాగంగా గురువారం యాగశాల ప్రవేశం.గణపతి పూ,పంచామృతిభిషేకం లాంటి కార్యక్రమాలు ఉంటాయని,శుక్రవారం దేవత ప్రతిష్ట కార్యక్రమాలు, బలీహారము,పూర్ణహుతి,అమ్మవారి కళ్యాణం,విశిష్ట పూజలు ఉంటాయని భక్తులు,గ్రామస్తులు,అధిఖ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఆలయ కమిటీ సభ్యులు వెంకట్ నాయక్ మాట్లాడుతూ...కాళికాదేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భక్తులు భకిశ్రద్ధలతో పాల్గొనాలని, 12ఫిబ్రవరి ఆదివారం అమ్మవారికి బోనాలు నిర్వహిస్తామని తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు అశోక్**



**చౌడపూర్ ఫిబ్రవరి8,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని పుర్స ంపల్లి గ్రామంలో ఫిబ్రవరి 11,శనివారం జరిగే రాజ్యాంగ కర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అశోక్ అన్నారు.శనివారం సాయంత్రం కార్యక్రమం ప్రారంభం అవుతుందని,కళాబృందంచే ఆటపాటలు ఉంటాయని ,పలువురు అతిథులు పాల్గొంటారని అశోక్ తెలిపారు.బుధవారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ గోడపత్రికను ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఎంపిటిసి మురళీధర్ రెడ్డి,పాండు రంగారెడ్డి,పుర్స ంపల్లి అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు నర్సి ంలు,మండల ప్రధాన కార్యదర్శి కుమార్,సలహదారు విజయ్,కొత్తపల్లి శ్రీనివాస్,వెంకటేష్,అంబేద్కర్ సంఘ నాయకులు,యువకులు పాల్గొన్నారు.

## కంటి వెలుగుకు విశేష స్పందన



**పరిగి ఫిబ్రవరి8,ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని మున్సి పల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం పరిగి మున్సి పల్ పరిధిలోని 4వ.వార్డు న్యామత్ నగర్ తండాలో కంటి వెలుగు కార్యక్రమాన్ని చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ కమిషనర్ శ్రీనివాసన్,కౌన్సి లర్ వారాల రవీంద్రతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సి లర్ నాగేశ్వర్,పురపాలక అధికారులు సంపత్ కుమార్,జగన్నాథ్ రెడ్డి,హాస్పిటల్ అధికారులు రాఘవేంద్ర,డాక్టర్లు ఆశావర్కర్లు,మెక్మా ఆర్పీలు,ఆయా కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

## మరికల్ గ్రామంలో మండల స్థాయి వాలీబాల్ పోటీలు

**చౌడాపూర్ ఫిబ్రవరి8,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని మరికల్ గ్రామంలో ఫిబ్రవరి11,12 తేదిలలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. మండలానికి చెందిన గ్రామాల నుంచి క్రీడాకారులు పాల్గొనవలసిందిగా నిర్వాహకులు తెలిపారు.ప్రతి జట్టుకి ప్రవేశ రుసుము 300/ మొదటి బహుమతి 10వేల రూపాయలు ,ద్వితీయ బహుమతి 5వేల రూపాయలుగా నిర్వాహకులు తెలిపారు.ఆసక్తి గల క్రీడాకారులు 9705129153, 9550033827 నెంబర్లను సంప్రదించాలని స్థలం జడ్పిహెచ్ఎస్ పాఠశాల, మరికల్‌లో పోటీలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## ప్రజాసమస్యలపై అధికారులు స్పందించాలి

**-వచ్చేవేసవి కాలంలో తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు**

**-ఎంపిపి ముద్దప్ప దేశ్‌ముఖ్**




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి ముద్దప్ప దేశ్‌ముఖ్.

**కొడంగల్,ఫిబ్రవరి8,ప్రభాతవార్త :**
ప్రజలు ప్రజాసమస్యలను దృష్టికి తీసుకువచ్చినప్పుడు అధికారులు స్పందించి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపిపి ముద్దప్ప దేశ్‌ముఖ్ తెలిపారు,స్థానిక ఎంపిడిఓ కార్యలయంలో బుధవారం నాడు మండల సర్వసభ్య సమావేశం జరిగింది.వివిధ శాఖలకు చెందిన అధికారులుతమ నివేదికలను చదివి వినిపించారు.అటవీశాఖ అధికారి మాట్లాడుతూ అటవీప్రాంతంలో వేసవి సందర్భంగా జంతువులకు తాగునీటి కోసం తొట్లనిర్మాణం చేపడుతున్నట్లు వారు తెలిపారు. అగ్నిప్రమాదాలు జరకుండా చర్యలు తీసుకుంటునట్లు వారు తెలిపారు.విద్యుత్ విషయంలో గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కరం,లో ఓల్టేజీ,నూతన పోల్స్ ఏర్పాటు గురించి వివరించారు.మండలంలో మిషన్ భగీరథ పనులు పూర్తిస్థాయిలో కంప్లిట్‌చేయడం జరిగిందన్నారు.26గ్రామపంచాయతీలలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వార 271లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం మార్చి 15వ తేదిలోపు పూర్తిచేయాలని,22గ్రామపంచాయతీలకు జీపి భవనాలు మంజూరు కావడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పాండు,వైస్ఎంపిపి రహమాత్‌ఖాన్,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటీసిలు,అధికారులు పాల్గొన్నారు.



చేవెళ్ల కొనగట్టు శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో బ్రహ్మోత్స వాలను పురస్కరిచుకుని బుధవారం పూజలు చేసిన చేసిన సబ్ రిజిస్ట్రార్ విష్ణువర్ధన్‌గౌడ్, డాక్యుమెంట్ రైటర్ గుడిపల్లి నర్సి ంహారెడ్డిలు (చేవెళ్ళ - ప్రభాతవార్త)

# ఇంటింటికి తాగునీరు అందిస్తున్న ఘనత కెసిఆర్‌దే

**-అరుట్లలో అభివృద్ధి,సంక్షేమ పథకాల కోసం సుమారు రూ.62కోట్లు ఖర్చు**
**-పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నాం**
**-ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**
ఇంటింటికి త్రాగునీరు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని బిఆర్ ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కొనియాడారు.ఎ మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి నిర్వహిస్తున్న ప్రగతి నివేదన పాదయాత్ర 215కిలోమీటర్లు పూర్తిచేసుకున్న సందర్భంగా మంచాల మండలం అరుట్ల గ్రామంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అనేక అభివృద్ధి చేస్తున్నామన్నారు.గతంలో త్రాగునీటికి ఇబ్బందులు ఇండేవని కేసిఆర్ ఇంటింటికి త్రాగునీరు అందిచేవరకు ఎన్నికల్లో ఓట్లు అడగబోనని మాటిచ్చి ప్రతీ ఇంటికి త్రాగునీరు అందిస్తున్న ఘనత కేసిఆర్‌దేనని అన్నారు.ఇబ్రహీంపట్నం నుంచి ఆరుట్ల వరకు రూ.16కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం చేసామన్నారు.గ్రామంలో ఖాళీ స్థలం ఉండి ఇంటి నిర్మాణం చేసుకోవాలనుకునే వారికి ప్రభుత్వం రూ.3 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు.ఖాళీ స్థలం ఉండి ఇంటి నిర్మాణం చేసుకోవాలనుకునే వారందరూ మీసేవాలో ధరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో నిదులు మంజూరు చేస్తూ అభివృద్ధి చేస్తున్నామన్నారు.

**నావెన్నంటి ఉండే యువకులకు పాదాభివందనం**

**-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి**

నా అడుగులో అడగు వేస్తూ...నా వెన్నంటే ఉండే యువకులకు పాదాభివందనం చేస్తున్నానని మీరు లేక పోతే ఈ పాదయాత్ర సాధ్యమయ్యేది కాదని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి అన్నారు.ప్రగతి నివేదన పాదయాత్రలో భాగంగా 17వ రోజు మంగళవారం రాత్రి మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో జరిగింది.గ్రామంలోని ప్రతి కాలనీలో,ప్రతి గడపకు తిరుగుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి..చేయాల్సి న పనులను ప్రజలకు వివరించారు.అదేవిదంగా సమస్యలు అడిగి తెలుసుకొని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అనతరం అరుట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ బోడకొండ గుట్ట ఎక్కినప్పుడు పాదాలు నొప్పి పెట్టాయి,కానీ ఘనస్వాగతం పలికి,మీరు చూపించిన ప్రేమ,ఆప్యాయత,ఆదరాభిమానాలకు అవేమి కనిపించలేదని సంతోషం వ్యక్తం చేశారు.గ్రామంలో అసైన్డ భూముల సమస్య,అండర్ డ్రైనేజి,త్రానీటి సమస్య ఒక కాలనీలో ఉందని ఈ సమస్యలన్ని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకేల్లి పరిష్కరిస్తామన్నారు.భవిష్యత్‌లో కూడ సిఎం కేసిఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి పనులు చేసుకుందామని అన్నారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామమల్లేష్,పార్టీ మండల అధ్యక్షులు చీరాల రమేష్,రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి,డిసిసిబి వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య,ఎంపిపి నర్మదా,ప్రదాన కార్యదర్శి బహుదుర్ నాయక్, యాచారం జెడ్పిటిసి జంగమ్మ,గ్రామ శాఖ అధ్యక్షులు రాము,ప్రదాన కార్యదర్శి మహేందర్,సికిందర్,రవి,యూత్ విభాగం అధ్యక్షులు బద్రీనాథ్ గుప్త,ఎంపిటిసిలు కావలి శ్రీనివాస్,అనిత,సుకన్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

# కనుల పండువగా సాగుతున్న శివాలయ ఉత్సవాలు

**-భజనలతో మారుమ్రోగుతున్న శివనామస్మరణ**
**-భారీగా హాజరైన శివస్వాములు, భక్తులు**
**-గురువారం నాడు విగ్రహ ప్రతిష్టాపనలు**



హోమం పూజలు చేస్తున్న ఆలయ నిర్మాణదాత దంపతులు రేగట్టి శ్రీలత శ్రీనివాస్, పలువురు దంపతులు

**ఆమనగల్లు, ఫిబ్రవరి8, ప్రభాతవార్త:**
ఆమనగల్లు పట్టణ సమీపంలోని అయ్యప్పకొండ వద్ద నూతనంగా నిర్మించిన శివాలయ ప్రారంభ ప్రతిష్ట మహోత్స వాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఉత్స వాల రెండవరోజు ఆలయంలో సంప్రదాయాలతో భక్తిశ్రద్దల మధ్య హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థాపిత మండప ఆరాధనలు, హోమాలు, ధాన్యాధివాసం, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాదవితరణ, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ నిర్మాణ దాత రేగట్టి శ్రీలత శ్రీనివాసులు, నాగులపల్లి సుశ్మీతశ్రీకాంత్ దంపతులు, జెజ్జాయిల అంజి దంపతులు హోమ పూజలు నిర్వహించారు. ఉత్స వాలను తిలకించడానికి వివిధ ప్రాంతాల భక్తులు, శివస్వాములు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు నిర్వహకులు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా ఆలయ ప్రారంభ ఉత్స వాల నేపథ్యంలో అయ్యప్పకొండ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. శివస్వాములు భజన కీర్తినలతో శివనామస్మరణ మారుమ్రోగింది. అలాగే గురువారం చివరి రోజు ఆలయంలో గణపతి, భవాని, రామలింగేశ్వరస్వామి, నంది, వీరభద్రస్వామి, నాగులు, ధ్వజస్థంభ, శిఖర, బలిపీఠం ప్రతిష్టించి ఉత్స వాలను ముగియనున్నాయి. ప్రతిష్ట మహోత్స వం కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆలయ నిర్మాణ దాత రేగట్టి శ్రీనివాసులు కోరారు. కార్యక్రమంలో పూజారి మల్లిఖార్జున్, శివస్వాములు బిట్టి సాయిలు, లింగంపల్లి అశోక్, వెంకట్, పద్మ ప్రశాంత్, చెన్నంశెట్టి మహేశ్, శ్రీను, గుండ్రాతి కుమార్‌గౌడ్, జెజ్జాయిల అంజి, వెంకటేశ్, దుర్గప్రసాద్, దేవరాజు, పున్న వెంకటేశ్‌నేత, గోవర్ధన్, శివగౌడ్, రేగట్టి కౌసల్య, అంబిక, కావ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు అభినవ దేవాలయాలు

**-కందవాడ పాఠశాలలో గ్రంథాలయం ప్రారంభం**
**-మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**

**చేవెళ్ళ,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
గ్రంథాలయాలు అభినవ దేవాలయాలుగా బావించాలని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు.బుదవారం కందవాడ ప్రాథమిక పాఠశాలలో గ్రంథాలయంను ప్రారంభీంచారు. ఈ సందర్బంగా మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడూతూ ప్రతి విద్యార్థి చిన్న తనం నుండి పుస్తకాలను చదువటం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి మంచి పుస్తకంను తప్పకుండా కొనుక్కోవాలన్నారు. పుస్తకాలు మంచిని పెంపోందిస్తాయన్నారు. పుస్తకాలను పాఠశాలకు తనవంతుగా అందజేస్తాయన్నారు. పుస్తకాలు విజ్ఞానాన్ని అందజేస్తాయన్నారు. గ్రామ నివాసి వడ్ల హరిష్ చారి గుర్తుగా గ్రామ ఉప సర్పంచ్ గౌండ్ల కావ్యక్రిష్ణాగౌడ్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. విలువైన పుస్తకాలను పాఠశాల గ్రంథాలయానికి అందజేయడమైందన్నారు. కందవాడ గ్రామ ఉప సర్పంచ్ గౌండ్ల కావ్యక్రిష్ణాగౌడ్ మాట్లాడుతూ గ్రంథాలయాలు జ్ఞానబండాగారాలని ప్రతి విద్యార్థికి ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ప్రతి ఒక్కరు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు తూళ్ల వీరేందర్‌గౌడ్, కందవాడ సర్పంచ్ అరుందతి సాయిరెడ్డి, ఎంఇఓ అక్బర్, ఎస్ఎల్ఎన్ నోడల్ అధికారి సుభాష్‌చంద్రరెడ్డి, ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు సునీల్‌కుమార్, సీనియర్ నాయకుడు బలవంత్‌రెడ్డి,సాయిరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ రాఘవరెడ్డి, శంకర్, వార్డు మెంబర్‌లు పాలమాకుల రవీందర్, ఉపాశంకర్‌రెడ్డి, గుర్రాల శ్రీపాల్‌రెడ్డి,బాల్‌రెడ్డి, నరేష్, విష్ణువర్దన్‌రెడ్డి, శంకర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



కందవాడ పాఠశాలలో గ్రంథాలయంను ప్రారంభిస్తున్న మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

## హాత్ సే హాత్ జోడో ప్రచారయాత్రను జయప్రదం చేయండి

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేందర్**

**పూడూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**
ఈ నెల 9వ తేదిన గురువారం (నేడు) పరిగి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న హాత్ సే హాత్ జోడో ప్రచార యాత్రను జయప్రదం చేయాలని పూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు సురేందర్ ముదిరాజ్ పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు.ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్రలో భాగంగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు డిసిసి అధ్యక్షుడు,పరిగి మాజీ శాసన సభ్యులు టి రామ్మోహన్‌రెడ్డి పూడూరు మండలం ఎన్కెపల్లి సమీపంలోని హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మన్నెగూడ చౌరస్తాలోని పార్టీ కార్యాలయం ఆవరణలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తారని వివరించారు.అనంతరం ఉదయం 9 గంటలకు మన్నెగూడ నుండి ప్రారంభమయ్యే హాత్‌సేహాత్ జోడో ప్రచారయాత్ర మండలం పరిధిలోని పూడూరు,రాకంచెర్ల మీదుగా పరిగి చేరుకొని సుల్తాన్‌పూర్ మీదుగా దోమ,మోత్కూరులకు చేరుకుంటుందన్నారు.అనంతరం చౌడాపూర్ మండలం పరిధిలోని లింగంపల్లి,తిర్మలాపూర్‌ల మీదుగా కుల్కచెర్ల మండలం పరిధిలోని కుల్కచెర్ల,అంతారం,గ్రామాల మీదుగా కొనసాగుతుందన్నారు.అదేవిధంగా మహ్మదాబాద్ మండలం పరిదిలోని గాదిర్యాల్,చౌదర్‌పల్లి,మంగంపేట,మొకర్లాబాద్, మహ్మదాబాద్,నంచెర్లగేట్‌ల మీదుగా గండీడ్ మండలం పరిధిలోని కొంపల్లి, గండీడ్‌లకు చేరుకుంటుందని తెలిపారు.హాత్‌సేహాత్ జోడో యాత్రలో పరిగి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని డిసిసి అద్యక్షుడు నిర్వహిస్తున్న వాహన యాత్రను అనుసరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రారంభమైన శనగల కొనుగోలు కేంద్రం

**- నావంద్గి సొసైటీకి అధిక ప్రాధాన్యత : చైర్మన్**

**బషీరాబాద్,ఫిబ్రవరి 08,ప్రభాతవార్త:** బషీరాబాద్ మండల కేంద్రంలోని నావంద్గి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో బుధవారం నాడు శనగలు కొనుగోలును పి.ఎ.సి.ఎస్.చైర్మన్ వెంకట్రామి రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధర క్వింటాలుకు 5335/- రూపాయలకు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు.రైతులు నాణ్యమైన శనగలు తీసుకురావాలని కోరారు.శనగల్లో మట్టి పెడ్డలు,కట్టెపుల్లలు లేకుండా అన్ని తొలగించి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కరుణ,సర్పంచ్ ప్రియాంక,జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,సిఈవో వెంకటయ్య పిఎసిఎస్ డైరక్టర్‌లు జి.నర్సి రెడ్డి,ఎస్.హన్మంత్ రెడ్డి. నాయకులు ఉన్నారు.



## పోచారం మున్సిపల్‌లో పలు అభివృద్ధి పనులను పరిశీలించిన చైర్మన్



పోచారం మున్సి పల్ అన్నోజిగూడలో నిర్మాణంలో ఉన్న మినీ ఫంక్షన్ హాలును పరిశీలించిన చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**
పోచారం మున్సి పల్ పరిధిలోని అన్నోజిగూడ, నారపల్లి తదితర చోట్ల చేపట్టిన పలు అభివృద్ధి పనులను బుధవారం మున్సి పల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. అన్నోజిగూడ లక్ష్మీనర్సి ంహ కాలనీలో నిర్మాణంలో ఉన్న మినీ ఫంక్షన్‌హాలును స్థానిక కౌన్సి లర్‌తో కలిసి పరిశీలించారు. ఫంక్షన్ హాలు నిర్మాణ పనులు దాదాపు 90 శాతం పూర్తయ్యినట్లు కౌన్సి లర్ చింతల రాజశేఖర్ చైర్మన్‌కు వివరించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. నారాపల్లిలో ప్రభుత్వ పాఠశాలలో మన బస్తీ మన పాఠశాల కార్యక్రమం కింద చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణం తదితర వాటిని చైర్మన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంబడి వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ అర్ర సురేశ్, మున్సి పల్ కౌన్సి లర్లు చింతల రాజశేఖర్, సుర్వీ సుధాలక్ష్మి, రవీందర్ గౌడ్, ఏఈ. నరేశ్, స్థానిక నాయకులు ఎన్. శేఖర్, సుర్వీ శ్రీనివాస్ గౌడ్, అబ్బవతి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్లు తెలుసుకున్న చేవెళ్ల పార్లమెంట్ కార్యదర్శి

**బషీరాబాద్,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:**
టిడిపి చేవెళ్ళ పార్లమెంట్ కార్యదర్శి శ్రీనివాస్ బుధవారం నాడు జీవన్గి గ్రామాన్ని సందర్శించారు.ఈ నెల 18వ తేదిన జీవన్గి గ్రామంలో నిర్వహించే జాతర ఏర్పాట్లను గ్రామ పెద్దలతో కలిసి ఆడిగి తెలుసుకున్నారు.అనంతరం అక్కడి నుండి అదే గ్రామంలో అనాధ పిల్లల వద్దకు వెళ్లి వాళ్ళ బాగోగులు అడిగి తెలుసుకున్నారు.పిల్లలకు ఎలాంటి సహాయం కావాలన్న యూత్ ప్రభంజనం ఫౌండేషన్ ద్వారా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు ఉన్నారు.

## ఉపాధి కూలీలకు వేతనాల పెంచాలి

**-వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు బుగ్గప్ప**



మాట్లాడుతున్న సంఘం నాయకులు

**బొంరాస్‌పేట్,ఫిబ్రవరి8,ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం నాడు మండల కేంద్రంలో కార్మికుల ధగ్గర సభ్యత్వం,మహసభలకు నిధి వసూళ్ల కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సిఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు బుస్స చంద్రయ్య తన మద్ధతును తెలియజేశారు.పేద వర్గాల హక్కుల కోసం కూలీ, భూమి,ఉపాధి చట్ట రక్షణకై కుల అనచివేతలను అంతమొందించాలని పోరాటాలు నిర్వహిస్తూ తమ సంఘం ముందుకుసాగుతుందన్నారు. వ్యవసాయ కూలీల హక్కులతోపాటు సమస్యలైన కూలీ,భూమి,ఇండ్లు,డబుల్ బెడ్రూమ్,విద్యా,వైద్యం,ఫెన్షన్ల కోసం నిరంతరం తమ పోరాటాలను నిర్వహించడంలో తము ప్రధానపాత్రను పోషిస్తున్నమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్,కాశీపతి,శ్రీప్రియ,సిఐటీయు నాయకులు సత్యయ్య,చందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్న దయవలన ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**గురు స్వామి లొంక నర్సిములు**



శివస్వాములకు స్వాగతం పలుకుతున్న రహీం,కుటుంబ సభ్యులు

**పెద్దేముల్, పిబ్రవరి 8, ప్రభాతవార్త:**
కైలాస వాసుడు, అడిగిన వరాలు ఇచ్చె భోళాశంకరుడు, శ్రీశైల మల్లన్న దయ వలన ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని గురుస్వామి లొంక నర్సి ములు అన్నారు. బుదవారం పెద్దేముల్ మండలంలోని హన్మాపూర్ నుంచి శివస్వాములు, గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీశైలానికి పాదయాత్రగా కొందరు, బస్సు యాత్రగా మరి కొందరు బయలు దేరారు. ఈ సందర్భంగా గురుస్వామి లొంక నర్సి ములు మాట్లాడుతూ ప్రతి సంవత్స రము మాదిరిగా శివస్వాములతో పాటు గ్రామానికి చెందిన 50 సంవత్స రాలు పైబడిన వారిని మొత్తము 85 మందిని తమ స్వంత ఖర్చులతో శ్రీశైల మల్లన్న దర్శనానికి తీసుకెళ్ళడం జరుగుతుందని అన్నారు. ఈ యాత్ర బృందం తాండూరుకు చేరుకోగానే పట్టణానికి చెందిన రహీం అతడి కుటుంబ సభ్యులు స్వాములకు మంచినీరు, అల్పాహారము అందజేసి హిందు, ముస్లీం ఐకమత్యాన్ని చాటుకున్నారు. ఇందూరు యంపిటిసి ప్రవీన్ పటేల్, బిఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు పట్లోల్ల నర్సి ములు, శంకర్ యాదవ్, బంటు మల్లప్ప తదితరులు శివస్వాములకు ఘన స్వాగతం పలికారు.

## అగ్నిపథ్ ఉద్యోగికి సన్మానం



కుమార్‌కు మిఠాయిలు తినిపిస్తున్న పాపిశెట్టి రాము, సోనశ్రీనునాయక్

**ఆమనగల్లు, ఫిబ్రవరి08, ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన అగ్నిపత్ రిక్రీట్‌మెంట్‌లో బానోత్‌కుమార్ ప్రతిభ చాటి ఉద్యోగం సాధించారు. బుధవారం మండల పరిధిలోని రాంనుంతల గేటు వద్ద బానోత్‌కుమార్‌ను ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, రాంనుంతల సర్పంచ్ సోన శ్రీనునాయక్‌లు శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించారు. తలకొండపల్లి మండలం ఆర్లగుంటతండాకు చెందిన బానోవత్ కుమార్ ఆర్మీ అకాడమీలో కోచింగ్ తీసుకుని అగ్నిపత్ రిక్రీట్‌మెంట్‌లో ఉద్యోగం సాధించాడు. కార్యక్రమంలో నూతనగంటి భాస్కర్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్‌నాయక్, శ్రీనునాయక్, గణేశ్‌నాయక్, రాజు నాయక్, శ్రీరామ్‌నాయక్, సాయినాయక్, కుమార్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో ధరణి సహాయ కేంద్రం



**బషీరాబాద్,ఫిబ్రవరి 08,ప్రభాతవార్త:**
బషీరాబాద్ తాహశీల్దార్ కార్యాలయంలో బుధవారం నాడు ధరణి సహాయ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తాహశీల్దార్ వెంకటస్వామి విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా తాహశీల్దార్ మాట్లాడుతూ ధరణిలో ఏవైనా సమస్యలు ఉంటే సోమవారం నుండి శనివారం వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు ధరణి సహాయ కేంద్రంలో సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. తాహశీల్దార్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు ప్రజావాణి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో ధరణి సమస్యలపై ఫిర్యాదులు తీసుకొనున్నట్లు తెలిపారు.

## స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్

**నాగారం ఫిబ్రవరి8,ప్రభాతవార్త :**
నాగారం మున్సి పాలిటీ పరిధిలోని 9వ వార్డు ఎస్వీ నగర్ కాలనీలోని అను స్కూల్‌లో 1,2వ తరగతి విద్యార్థుల చేత ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్‌లో స్థానిక కౌన్సి లర్ కొమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి 7వ.వార్డు కౌన్సి లర్ గూడూరు సబిత ఆంజనేయులు గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారుల చేత వండిన వంటకాలను పరిశీలించారు.అనంతరం చిన్నారులను కౌన్సి లర్‌లు అభినందించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామల కుమారి ,నాయకులు కొత్త గోపాల్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ సుధా ,స్వర్ణ, విజయ దుర్గా,మాధవి,రాధ,ప్రిసిల్లా కుమారి,దుర్గా భవాన్ని,రత్నా కుమారి, రజిత,అనురాధ,అంజిత,వందన,ఆశ్విని,కిరణ్ సింగ్,వర్ధిని,కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

